జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 22-12-2025 పేజీలు : 10



# రామగిరి ఖిల్లాకు కొత్త కళ

## రూ.5 కోట్ల అభివృద్ధి, రోప్‌వే ప్రతిపాదనతో పర్యాటక హబ్‌గా మారనున్న దుర్గం

రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :

పెద్దపల్లి జిల్లాలోని చారిత్రక రామగిరి ఖిల్లా త్వరలోనే రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందనుంది. ఖిల్లా అభివృద్ధికి రాష్ట్ర పర్యాటక శాఖ ద్వారా ప్రభుత్వం ఇప్పటికే రూ.5 కోట్లు మంజూరు చేయగా, తాజాగా ఖిల్లా పైభాగానికి సులభంగా చేరుకునేలా రోప్‌వే (కేబుల్ కార్) నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి. ప్రకృతి సౌందర్యం, శిల్పకళా వైభవం, పురాతన సంస్కృతి, చారిత్రక వారసత్వ సంపదకు నిలువెత్తు నిదర్శనమైన రామగిరి ఖిల్లా% కాలక్రమేణా నిర్లక్ష్యానికి గురై అడవుల్లో మరుగున పడిపోయింది.



5 లో..





## అమ్మ జన్మనిస్తే.. పునర్జన్మ ఇచ్చేది డాక్టరే

ఫార్మా కంపెనీలు, డయాగ్నస్టిక్ సెంటర్ల వలలో పడకండి
- గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించేందుకు ముందుకు రండి
పీజీ సీట్ల పెంపు, అందుబాటులో ఫీజులపై ప్రభుత్వాలు ఆలోచించాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి)ః

అమ్మ జన్మనిస్తే.. పునర్జన్మ ఇచ్చేది డాక్టర్లేనని, అందుకే డాక్టర్లను దైవంగా కొలుస్తామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు. అంతటి పవిత్రమైన వృత్తిలో కొనసాగబోయే వైద్య విద్యార్థులంతా భవిష్యత్తులో ఫార్మా కంపెనీల, డయాగ్నస్టిక్ సెంటర్ల వలలో పడి ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరారు. నిరంతరం వైద్య విజానంలో మార్పులు వస్తూనే ఉంటాయని, ఈ విషయంలో ఎప్పటికప్పుడు అప్ డేట్ కాకపోతే శంకర్ దాదా ఎంబీబీఎస్ మాదిరిగా డాక్టర్లు మారితే 'డాక్టర్ మాత్ర రోగుల పాలిట వైకుంఠ యాత్ర' అవుతుందని అన్నారు.

మిగతా 6లో...

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
పల్లిమక్త లో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించిన విప్

2 లో..





## రక్తసంబంధమే రక్తం పంచుకుంది

- లక్ష్మీపూర్ హత్యోదంతం వెనుక చీకటి నిజాలు
- ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

4 లో..

## రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ ఉపసర్పంచ్ పద్మశాలి సంగం ఘన సన్మానం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 21( ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్ల పెల్లికి చెందిన పద్మ శాలి సంఘం నూతనంగా ఎన్నికైన సర్పంచి కొండ రమేష్ గౌడ్, కు మరియు ఉప సర్పంచ్ మణమ్మకు ఘన సన్మానాన్ని నిర్వహించి అభినందన తెలియజేశారు .మార్కండేయ దేవాలయంలో నిర్వహించిన సంఘ పెద్దలు బేతి ఎల్లయ్య ,డాక్టర్ మల్లేశం, రవి ,భాస్కర్, మనోహర్ ,గంగాధర్ ,మోహన్ ,పాశం దేవా రెడ్డి, డాక్టర్ ఆంజనేయులు, జబ్బార్, అందే బాలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లు ప్రజల గృహకల సాకారం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్న రోజులు**

**వేములవాడ, డిసెంబర్, 20:ప్రజాజ్యోతి,**
వేములవాడ పట్టణంలోని బాలనగర్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఇళ్లలో అడుగుపెడుతున్న కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేస్తూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని,ప్రతి కుటుంబం సంతోషంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.



## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**పల్లిమక్త లో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించిన విప్**

**కోనరావుపేట: డిసెంబర్.21(ప్రజా జ్యోతి):**
ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..ఆదివారం కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో అంబేద్కర్ భవనాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ సందరరేగా మాట్లాడుతూ అంబేద్కర్ భావన ప్రారంభోత్సవం సందరరేగానిర్వాహుకులకు శుభాకాంక్షలు తెలిపారు..అంబేద్కర్ ఆలోచన విధానం ముందుకు తీసుకోపోవాలని విప్ సూచించారు..బోధించు సమీకరించు పోరాడు అంటూ అంబేద్కర్ సమాజంలో జరుగుతున్న వాటి పై ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు..భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజల కోసం రాజ్యాంగం రాసారని పేర్కొన్నారు..వేములవాడ నియోజకవర్గాన్ని,కోనరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తామని తెలిపారు.. అలాగేమల్కాపేట రిజర్వాయరు మెయిన్ కెనాల్ ద్వారా ఎల్లారెడ్డిపేట నియోజకవర్గంలో సాగు నీరు అందించడం జరిగిందని తెలిపారు..ఎడమ కాల్వ ద్వారా మారుపాక వరకు సాగునీరు పంపిణీ చేయడం జరిగిందని,రానున్న వేసవి కాలం దృష్ట్యాప్రాజెక్టులోనీటినినిల్వచేసుకోవడంజరిగిందన్నారు..కోనరావుపే





ఎట మండల పరిధిలో నాగారం,మంగళపల్లి గ్రామాలకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు..నూతన బ్రిడ్జిల నిర్మాణం చేపడుతామని
తెలిపారు.%ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత ృత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు..గ్రామాల్లో పేద ప్రజలకు పక్క ఇల్లు ఉండాలని ఇందిరమ్మ ఇళు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కె జగన్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి లు గొట్టె రుక్మిణి బండ నరసయ్య వార్డు సభ్యులు బాలరాజు కిరణ్ గౌడ్ నరేష్ ఆనందం సమత పద్మ లక్ష్మీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మోకనపల్లి శ్రీధర్ ఉపాధ్యక్షులు మోకనపెల్లి దేవనర్సు ప్రధాన కార్యదర్శి మోకనపెల్లి దుర్గయ్య సహాయ కార్యదర్శి మోకాపెల్లి దేవరాజు సభ్యులు పాల్గొన్నారు

## నగరంలో త్రిదా హెూటల్ ను ప్రారంభించిన బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 21( ప్రజా జ్యోతి):**
కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన త్రిధా హెూటల్ ను ప్రారంభించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి కేంద్ర మంత్రి హెూటల్ మొత్తం పర్షిలించి నిర్వకులను అభినందించారు. ఈ సందర్భంగా హెూటల్ నిర్వాకులు రాచకొండ రాకేష్, గౌతమ్ మీడియతో మాట్లాడుతూ, నగరం లో అదునాతన హంగుల తో అభివ ృద్ధి చెందిన నగరాలకు డిటుగా మంచి సూట్ రూమ్స్, బంకెట్ హాల్స్,



డైనింగ్ రూమ్స్, మంచి రుచికరమైన వంటకాలను అందించేందుకు నిస్నాతులైన షేఫ్ లను నియమించినట్లు తెలిపారు. నగరానికి వచ్చే వ్యాపారులకు, అందరికి అందుబాటులో వుండే ధరలు, అహలధాకరమైన వాతావరణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు అనూప్ కుమార్, కచ్చాకాయల రాజేంద్ర ప్రసాద్, హెూటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడువులోపు సమర్పించకపోతే వేటే : ఎంపీడీఓ

**జమ్మికుంట, డిసెంబర్21 ( ప్రజాజ్యోతి ):** పంచాయతీ ఎన్నికల్లో



గెలిచిన అభ్యర్థులు ఖర్చు లెక్కలను అప్పచెప్పకుంటే అనర్హత వేటు తప్పదని ఇల్లందకుంట ఎంపీడీఓ రాజేశ్వరరావు తెలిపారు. ఎన్నికల నిబంధన ప్రకారం సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థు లు... వారికి గుర్తులు కేటాయించిన రోజునుంచి ఫలితాలు వెలువడే వరకు ఖర్చు చేసిన లెక్కలు 45 రోజుల్లోగా సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 23 ప్రకారం వేటు పడుతుందన్నారు.

## రాజీమార్గం ద్వారానే సత్వరన్యాయం

**వేములవాడ డిసెంబర్, 21: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లో




ఈరోజు వేములవాడ బాల్ నగర్ సివిల్ కోర్ట్ లో లోక్ దాలత్ జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ రాజీమార్గము ద్వారానే సత్వర న్యాయం లభిస్తుంది అన్నారు. ఇ సందరరేగా అయన మాట్లాడుతు రాజీ పడేవిలున్న కేసులును లోక్ ఆదాలత్ లో పరిష్కరించూ కోవాలి చూసించారు ఇట్టి కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, నాయవాదులు, కక్షిదారులు పాలుగోన్నారు.

### ఎల్లారెడ్డిపేట ప్రాథమిక సహకార సంఘాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా రైతులకు అందుబాటులోఉంటూ అన్ని విధాల ఆదుకోవడం



జరిగిందని 30 కోట్ల టర్నోవర్ తో ఉమ్మడి జిల్లాలో టాప్ 5 లో సహకార సంఘాన్ని నిలపడం జరిగిందని ఈ అభివ ృద్ధికి సహకరించిన టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సంఘ డైరెక్టర్లు, రైతులకు మాజీ సింగిల్ విండో చైర్మన్ గుండారపు క ృషా?రెడ్డి విలేకరుల సమావేశంలో క ృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం ప్రభుత్వవిప్. ఆది


**వేములవాడ, డిసెంబర్ 21: ప్రజాజ్యోతి.**
ఈరోజు వేములవాడ లోని రెడ్డి కాలనీ లో శాంతినగర్ ప్యారీస్ క్రికెట్



లీగ్ పోటీలను ఆదివారం ఎంమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభిమించారు, క్రీడలు ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం కల్గడం వల్ల శారీరక ద ృఢత్వం పెరుగుతుంది అన్నారు. క్రీడలకు ప్రభుత్వం ఎల్లవేళలా ప్రోత్సహం అందిస్తుంది అని తెలిపారు. యువత క్రీడాల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద భారీ నిరసన

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి):**జాతీయ ఉపాధి హామీ




పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి, ఆ పథకాన్ని నిర్వీర్యం చే ేసందు ్ ు క ్ ు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కరీంనగర్లోని కారా?నా గడ్డ గాంధీ చౌక్ వద్ద శనివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.?ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు.

## రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలలో మెడల్స్ సాధించిన సిరిసిల్ల జిల్లా విద్యార్థులు



**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):** రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలు వరంగల్ జిల్లా క్షత్రీయ ఫంక్షన్ హాల్లో బి.ఎం.ఆర్ అకాడమీ మాస్టర్ సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ వోద్నాల అన్నపూర్ణ ఆధ్వర్యంలో 10 మంది కుంగ్ ఫు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని 6 గురు విద్యార్థిని విద్యార్థులు 7 మెడల్స్ సాధించారని వోద్నాల అన్నపూర్ణ తెలిపారు. మెడల్స్ సాధించిన బ్లాక్ బెల్ట్ చిల్డ్రన్ వెపన్ కటా విభాగంలో కంచర్ల శ్రీనిక బంగారు పథకం, జూనియర్ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో లింగం శ్లోక బంగారు పథకం, వెపన్ కటా విభాగంలో గజ్జెల శ్వేదిక బంగారు పథకం, బ్రౌన్ బెల్ట్ ఫైట్ విభాగంలోఎల్లే ప్రణవి బంగారు పథకం, సబ్ జూనియర్ బ్రౌన్ బెల్ట్ కటా విభాగంలో కోడం చైతన్య బంగారు పథకం, కలర్ బెల్ట్ చిల్డ్రన్ కటా విభాగంలో మసరకంటి శాన్విక ద్వితీయ వెండి పథకం, ఎల్లే ప్రణవి వెండి పథకాలు సాధించారని అన్నారు. పథకాలు సాధించిన కుంగ్ ఫు విద్యార్థిని, విద్యార్థులను స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ సిరిసిల్ల కోచ్ వోద్నాల అన్నపూర్ణ లను గ్రాండ్ మాస్టర్ ఎం.ఏ హమీద్, మాస్టర్ సయ్యద్ యాకుబ్, మాస్టర్ కోటేశ్వర్, మాస్టర్ వోద్నాల శ్రీనివాస్ అభినందించారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జన్మదినం కు అపర భద్రాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఇల్లందకుంట, డిసెంబర్ 21 ( ప్రజాజ్యోతి ):** హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మాజీ ఎంపీపీ సరిగొమ్మల పావని - వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా సరిగొమ్ముల వెంకటేష్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.. భవిష్యత్ లో ఎమ్మెల్యే స్థాయి నుండి మరిన్ని గొప్ప పదవులు పొందాలని ఆ దేవుని మొక్కుకున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరిగొమ్మల పావని - వెంకటేష్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు, నూతన సర్పంచ్‌లు మద్ది శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి శ్రీనివాస్, చితం రాంబాబు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, యువజన నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

### ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ గ్రామస్తులు



**మంథని, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** మంథని కాటారం మండలాల మధ్య మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, అప్రోచ్ రోడ్డుకు రూ.203 కోట్ల నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వెంకటాపూర్, మల్లారం, ఆరెంద గ్రామాల ప్రజలు ఆదివారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతున్నారన్నారు. మంథని మండలం ఆరెంద మీదుగా కాటారం మండలం దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు వైపు దామెరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డుకు 203 కోట్ల నిధులను మంత్రి శ్రీధర్ బాబు కృషితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ నుండి మంజూరు చేయడం జరిగిందనీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు మానేరు బ్రిడ్జి దాటి ఇతర జిల్లాలకు, నదిపై ఆరెంద మీదుగా దామెరకుంట వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తో మంత్రి శ్రీధర్ బాబు మన మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల నూతన సర్పంచులు జాడి రామస్వామి, తోట పోచయ్య, పొట్ల లక్ష్మి, గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జాగృతిలో చేరిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ మండల సీనియర్ నాయకుడు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి):** కరీంనగర్ లోని జాగృతి కార్యాలయం లో కరీంనగర్ మండల ఇంచార్జ్ జంగ అపర్ణ సాగర్ ల ఆధ్వర్యంలో కరీంనగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మగ్ర అంజనేయులు, దాసరి అంజలి, పుల్లూరి శ్యామల, కారుపాకల శ్రీలత, బీస లక్ష్మీ లు ఈరోజు జాగృతిలో చేరినవారికి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ వారికి జాగృతి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జాగృతి అధినేత్రి కవితక్క నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక సమస్యల మీద పోరాటం కొనసాగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా జాగృతి పనిచేస్తుందని వారు అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని అందుకే కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు విశ్వాసం పోయిన కారణంగా నాయకులు కాంగ్రెస్ పార్టీని విడి జాగృతిలో చేరుతున్నారని 2029లో తెలంగాణ రాష్ట్రానికి కవిత నాయకత్వం వహించడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాగృతి ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చంటి శ్రీనివాస్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, యువజన నాయకులు హుస్నాబాద్ రాజ్ కుమార్, జిల్లా నాయకులు బసవేణి రాజేందర్ తదితరులు ఉన్నారు.

## రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా "కిసాన్ గ్రామీణ మేళా"

### - పి. సుగుణాకర్ రావు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** రైతులు, మహిళా సంఘాలు గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతిని కాంక్షిస్తూ, 'కిసాన్ జాగరణ్' ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగాఈ నెల 24,25,26 మూడు రోజుల పాటు నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో మరోసారి భారీ ఎత్తున"కిసాన్ గ్రామీణ మేళా"ను నిర్వహిస్తున్నట్లు కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు. గత 2022, 2023 సంవత్సరాల్లో నిర్వహించిన ప్రదర్శనలకు తెలంగాణలోనే అత్యధిక సంఖ్యలో రైతులు హాజరైన రికార్డు ఉందని, ఈసారి అంతకు మించి వినూత్న కార్యక్రమాలతో మేళాను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ లేదా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రదర్శనలకు దూరప్రాంత రైతులు వెళ్లలేకపోతున్నారని, అందుకే రైతు చెంతకే సాంకేతికతను తీసుకురావాలనే ఉద్దేశంతో కరీంనగర్‌ను వేదికగా ఎంచుకున్నట్లు తెలిపారు.. రైతులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ద

## చిప్పలపల్లి గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవం



**ముస్తాబాద్, డిసెంబర్ 21( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామం పల్లెమీద శివారులోని చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన 63 కేవీ నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ మాశెట్టి లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగునీటి అవసరాల కోసం నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని వల్ల సాగు పంటలకు నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండి, రైతులు లాభపడతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నూతన సర్పంచ్ మాశెట్టి లక్ష్మణ్, ఉప సర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పడిగే సవిత%-- %ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జ్యోతి ఎల్లం, సహకార సంఘం డైరెక్టర్ గాడిచర్ల రామచంద్రము, సీనియర్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో పాత్రికేయునికి తీవ్ర గాయాలు

### - మెడికవర్ ఆసుపత్రికి తరలింపు

**రామగిరి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** కమాన్‌పూర్ సీనియర్ రిపోర్టర్ బండ సాయిశంకర్ రోడ్డుప్రమాదానికి గురయ్యారు. కమన్ పూర్ మండలంలోని జూలపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైకులు ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో సాయిశంకర్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదంలో సాయి శంకర్ కాలు, చెయ్యి కి తీవ్ర గాయాలుకాగా అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉండగా, ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

# రక్తసంబంధమే రక్తం పంచుకుంది

**-లక్ష్మీపూర్ హత్యోదంతం వెనుక చీకటి నిజాలు-ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి):**
?అతడు కష్టపడే తత్వమున్న వ్యక్తి. తన కుటుంబం బాగుండాలని, పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఏడారి దేశంలో రెక్కలు ముక్కలు చేసుకున్నాడు. కానీ, అదే కుటుంబం తన పాలిట యముడిగా మారుతుందని ఆ అమాయకుడు ఊహించలేకపోయాడు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో జరిగిన గాదె అంజయ్య హత్య కేసును పోలీసులు చెందించారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.?విదేశాల నుంచి వచ్చి.. విభేదాల మధ్య చిక్కుకొని?గాదె అంజయ్య (36) 2017లో ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాడు. 2019లో తిరిగి వచ్చిన తర్వాత అతనికి ఒక చేదు నిజం ఎదురైంది. తన తండ్రి లచ్చయ్య (63), తన భార్య శిరీష (32) మధ్య అక్రమ సంబంధం ఉందని తెలుసుకున్న అంజయ్య షాక్‌కు గురయ్యాడు. కన్నతండ్రిని, కట్టుకున్న భార్యను పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు మందలించాడు. కానీ, అంజయ్య మాటలు వారిలో మార్పు తీసుకురాకపోగా, వారి 'సాన్నిహిత్యానికి' అతను ఒక పెద్ద అడ్డుగోడలా కనిపించాడు.కొడుకును అడ్డుతొలగించుకోవాలని తండ్రి, భర్తను వదిలించుకోవాలని భార్య పథకం వేశారు. గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్‌ను సంప్రదించారు. అంజయ్య ప్రాణానికి 3 లక్షల రూపాయల ధర కట్టారు. పక్కా ప్లాన్ ప్రకారం, ఉప్పరపల్లి కోటేశ్వర్, మహమ్మద్ అబ్రార్ అనే వ్యక్తులు అంజయ్యకు స్నేహితుల్లా దగ్గరయ్యారు. గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం తాగుతూ పూర్తి **నమ్మకాన్ని సంపాదించారు.**


**?మద్యం మత్తులో.. ఊపిరి తీశారు:?**ఈ నెల 2వ తేదీన అసలైన పథకం అమలైంది. మద్యం తాగుదామని అంజయ్యను ఊరి చివర కెనాల్ సమీపానికి పిలిచారు. అమితంగా మద్యం తాగించి, అతను అపస్మారక స్థితిలోకి వెళ్లగానే కోటేశ్వర్ గొంతు నులిమగా, అబ్రార్ చేతులు పట్టుకున్నాడు. ప్రాణం పోయిందని నిర్ధారించుకున్నాక, రాత్రి చీకటిలో మ ృతదేహాన్ని %ణ%-8 కెనాల్‌లోకి తోసేశారు. నిందితులు అంతా అయిపోయిందని, తమ రహస్యం శాశ్వతంగా కెనాల్ నీళ్లలో కలిసిపోతుందని భావించారు.?డిసెంబర్ 5న కాలువలో శవం లభ్యమైనప్పుడు అందరూ అది ప్రమాదవశాత్తు జరిగిన మరణమని నమ్మారు. కానీ, రామడుగు పోలీసుల నిశిత పరిశీలనలో కొన్ని అనుమానాలు మొదలయ్యాయి. లచ్చయ్య, శిరీషల ప్రవర్తనలో మార్పును గమనించిన పోలీసులు వారిని తమదైన శైలిలో విచారించడంతో అసలు నిజం బయటపడింది. ఆస్తి, అక్రమ సంబంధం కోసం సొంత తండ్రి మరియు భార్యే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విచారణలో తేలింది.?నేరానికి వాడిన మోటార్ సైకిల్ (టి ఎస్ 02ఎల్ 1367) మొబైల్ ఫోన్లు.,?సుపారీ మొత్తంలో కొంత భాగం (రూ. 40,000/-) నగదు ను స్వాధీనం చేసుకున్నారు.అక్రమ సంబంధం అనే వ్యసనం మనిషిని ఎంతటి నీచానికైనా దిగజారుస్తుందని ఈ ఘటన నిరూపించింది. కన్న కొడుకును చంపించిన తండ్రి, తాళి కట్టిన భర్తను హతమార్చిన భార్య ఇప్పుడు కటకటాల పాలయ్యారు. కేసును త్వరగా ఛేదించిన పోలీసు అధికారులకు సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ సర్పంచ్ రొడ్డ గోపాల్ పృథ్విరాజ్



**మానకొండూర్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**
మానకొండూర్ గ్రామ మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు రొడ్డ పృథ్వీరాజ్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ మాజీ సర్పంచి రొడ్డ పృథ్వి రాజును సాదరంగా ఆహ్వానించి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ప ృథ్వీరాజ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అభివ ృద్ధి ధ్యేయంగా, మానకొండూర్ గ్రామ అభివ ృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజల శ్రేయస్సే నాకు ముఖ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

## మోహినీ కుంట గ్రామంలో ఉప సర్పంచ్ మోతే బాలరాజ్ గౌడ్‌కు ఘన సన్మానం




**ముస్తాబాద్, డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా మోహినీ కుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి లక్ష్మీపతి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ మోతే బాలరాజ్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతే బాలరాజ్ గౌడ్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు రుద్రోజు నరసింహ చారి, మినుప సుమన్, మినప సంపతి, బొలమేని వెంకటమ్మ పాల్గొన్నారు.అలాగే ఈ సన్మాన కార్యక్రమానికి మాజీ జెడ్పీటిసి మెరుగు యాదగిరి గౌడ్, మాజీ సర్పంచ్ వస్త్రాల రాజమౌళి, మంద కిషన్, రుద్రోజు శివకుమార్, బండి లక్ష్మీపతి, మెరుగు సతీష్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ గౌడ్, మెరుగు లింగం, వారాల దేవయ్య, పోచమ్మల అనిత తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివ ృద్ధికి ఉప సర్పంచ్ సమర్థవంతంగా పని చేయాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.


## ధర్మారంలో ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



**ధర్మారం డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండల కేంద్రంలోని గుంత భాస్కర్ పిరమిడ్ ప్రాంగణంలో ఆదివారం రోజున అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21ని పురస్కరించుకొని పిరమిడ్ స్పిరిచువాల్ సొసైటీస్ మూమెంట్ (పి ఎస్ ఎస్ ఎం) మాస్టర్ గాగిరెడ్డి డిలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక ధ్యానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ వ్యవస్థాపకులు గుంత భాస్కర్,అభ్యాసకులు ఎలగందుల అశోక్,మామిడిశెట్టి శ్రీనివాస్, తాళ్లపల్లి సురేందర్ గౌడ్, ఉమాశంకర్,దేవి రాయలింగు, గౌడ శేఖర్, ఈగం ప్రసాద్, బీరెల్లి రాము, అమరపల్లి మల్లేశం, చిన్నబోయిన ప్రసాద్, తాళ్ల పెల్లి ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 711కేసులు పరిష్కారం

**వేములవాడ, డిసెంబర్, 21:ప్రజాజ్యోతి:**
వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమం లో 711కేసులు పరిష్కారం అయినాయి సెప్టెంబర్ 15నుండి డిసెంబర్ 21వరకు నిర్వహించిన లోక్ అదాలత్ నందు 707క్రిమినల్ కేసులునుపరిష్కరించారు.17.43లక్షలు రూపాయలు జరిమానా విందించారు.4సివిల్ కేసులు 5.56 లక్షలు రూపాయలు జరిమానా విధించినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి,513డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులకు 11లక్షలు జరిమానావిధించారు.



IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF F.C. AT VEMULAWADA

LOK ADALATH FROM: 15.09.2025 TO 21.12.2025.

CRIMINAL SIDE

| Sl.No. | Nature of Case | No. of cases | Amount Rs. |
|---|---|---|---|
| 1. | CC – L.A. | 78 | -- |
| 2. | CC – Admission | 115 | 6,42,800=00 |
| 3. | STC – DRUNK & DRIVE | 513 | 11,00,500=00 |
| 4. | DVC – L.A. | 1 | -- |
| | TOTAL: | 707 | 17,43,300=00 |

CIVIL SIDE

| Sl.No. | Nature of Case | No. of cases | Amount Rs. |
|---|---|---|---|
| 1. | OS – TITLE | 1 | -- |
| 2. | EP – L.A. | 3 | 5,66,040=00 |
| | TOTAL: | 04 | [illegible] |

## జమ్మికుంట లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జమ్మికుంట,డిసెంబర్21 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, నియోజకవర్గ అభివ ృద్ధి కోసం క ృషి చేస్తున్న నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి అని ప్రశంసించారు. ముఖ్యంగా యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ , మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా గూడపు కిరణ్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కార్ల శ్రీరాంపూర్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**



కాల్వ శ్రీరాంపూర్ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా. జిల్లా జాగృతి నాయకుడు గూడెపు కిరణ్. ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు సమక్షంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆయనను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాగరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేన సదయ్య ఉప సర్పంచ్ దర్మల రవి రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సర్పంచులారా ప్రజాదారణ పొందండి

### జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిదుకూరు గోవర్ధన్ గౌడ్



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలోఎల్లమ్మ గుడి వద్ద నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ సర్పంచ్లకు శుభాకాంక్షలు తెలియజేశారు .రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బడలింగంపల్లి గ్రామ సర్పంచ్ గానాలుగు పర్యాయాలు గెలిచిన బాలరాజు నర్సాగౌడ్ జిల్లాలో వివిధ మండలాల్లో గెలిచిన గౌడ సర్పంచులకు అభినందన తెలియజేస్తూ. గ్రామాల్లో బడుగు, బలహీన వర్గాల కులాలతోపాటు ,ఉన్నత వర్గపు కులాలతో సత్సంబంధాలను అనుబంధము గౌడ కులస్తులకు ఉంటుందని అందర్నీ కలుపుకొని ముందుకెళ్లాలని కొత్తగా ఎన్నికైన సర్పంచులకు విజ్ఞప్తి చేశారు .కొత్తగా ఎన్నికైన కొండ రమేష్ నరసగౌడకు సర్పంచులకు ఆత్మీయ సన్మానం చేశారు.

## మాజీ జెడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన తాసిల్దార్



**రామగిరి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :**

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన ముత్తారం మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ ను అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ ఆదివారం పరామర్శించారు. మైదం భారతి వరప్రసాద్ అత్తమ్మ మైదం లలితమ్మ ప్రథమ వర్ధంతి ఆదివారం పేటలోని వారి స్వగృహం లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరై, లలితమ్మ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ప్రశాంత వాతావరణం లో ప్రమాణస్వీకారం చేయాలి

### జమ్మికుంట పట్టణ సిఐ రామకృష

**జమ్మికుంట, డిసెంబర్21( ప్రజాజ్యోతి ):**



జమ్మికుంట మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవాలకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష? గౌడ్ తెలిపారు. డీజేలు, అధిక సౌండ్ వచ్చే సిస్టమ్స్ వినియోగించరాదని, ర్యాలీలు, రోడ్లపై ట్రాఫిక్కు అంతరాయం కలిగించే చర్యలు చేపట్టరాదని సూచించారు. నిబంధనలను అతిక్రమించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

# రామగిరి ఖిల్లాకు కొత్త కళ

### రూ.5 కోట్ల అభివృద్ధి, రోప్‌వే ప్రతిపాదనతో పర్యాటక హబ్‌గా మారనున్న దుర్గం






**రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :**

పెద్దపల్లి జిల్లాలోని చారిత్రక రామగిరి ఖిల్లా త్వరలోనే రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందనుంది. ఖిల్లా అభివృద్ధికి రాష్ట్ర పర్యాటక శాఖ ద్వారా ప్రభుత్వం ఇప్పటికే రూ.5 కోట్లు మంజూరు చేయగా, తాజాగా ఖిల్లా పైభాగానికి సులభంగా చేరుకునేలా రోప్‌వే (కేబుల్ కార్) నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి. ప్రకృతి సౌందర్యం, శిల్పకళా వైభవం, పురాతన సంస్కృతి, చారిత్రక వారసత్వ సంపదకు నిలువెత్తు నిదర్శనమైన రామగిరి ఖిల్లా%ొా% కాలక్రమేణా నిర్లక్ష్యానికి గురై అడవుల్లో మరుగున పడిపోయింది. ఈ దుర్గాన్ని తిరిగి వెలుగులోకి తీసుకువచ్చి పర్యాటక పటంలో నిలిపేందుకు ప్రభుత్వం కీలక నిర?యాలు తీసుకుంటోంది.**రూ.5 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి** :పర్యాటక శాఖ ప్రతిపాదనల మేరకు ఖిల్లా పరిసరాల్లో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. పార్కింగ్ ఏరియా, స్వాగత తోరణం, కాంపౌండ్ వాల్, యాత్రికుల విశ్రాంతి షెల్టర్లు, పిల్లల ఆటస్థలం, మెట్లు%--%హ్యాండ్ గ్రిల్స్, బాత్‌రూంలు, తాగునీటి సదుపాయం, రోడ్డు అభివృద్ధి, బెంచ్‌లు, శానిటరీ%--%ఎలక్ట్రికల్ పనులు, ల్యాండ్‌స్కేపింగ్‌తో పాటు ఖిల్లాపై ఉన్న పురాతన బావుల ఆధునికీకరణ చేపట్టనున్నారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.**రోప్‌వే ప్రతిపాదన %--% పర్యాటకులకు మరింత సౌలభ్యం** :ఎత్తైన కొండపై ఉన్న రామగిరి ఖిల్లాకు ప్రస్తుతం కాలిబాట ద్వారానే చేరాల్సి ఉండటంతో వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఖిల్లా అడుగుభాగం నుంచి పైభాగం వరకు రోప్‌వే నిర్మిస్తే ప్రయాణం సులభం కావడంతో పాటు భద్రత, సమయం ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు. రోప్‌వే అమలైతే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉండటంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. ఇందుకు సంబంధించిన సాంకేతిక సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేపట్టే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి.

**వేల ఏళ్ల చరిత్రకు కేంద్రం** :రామగిరి ఖిల్లా చరిత్ర వేల సంవత్సరాల నాటిది. శాతవాహనులు, మౌర్యులు, కాకతీయులు, బహ్మనీలు, రెడ్డి రాజులు, మొఘలులు, గోల్కొండ నవాబులు, నైజాం పాలన వరకు అనేక రాజవంశాల పాలనను చూసిన ఈ దుర్గం%ొా% ఒకప్పుడు వజ్రకూటంగా పేరుగాంచింది. ఖిల్లా అంతరాగేంలో సాలుకోట, సింహాల కోట, ప్రతాపరుద్రుల కోట, చెరసాలలు, రహస్య మార్గాలు, సొరంగాలు, కొలనులు, ఫిరంగులు నేటికీ దర్శనమిస్తాయి.**ఆధ్యాత్మిక -- పర్యాటక ఆకర్షణ** :శ్రీరాముడు వనవాస కాలంలో ఇక్కడ తపస్సు చేశాడన్న పురాణ గాథలతో పాటు, కొండపై శివలింగం, సీతారామ విగ్రహాలు, జలధార ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వేలాది మంది భక్తులు, పర్యాటకులు ఇక్కడికి తరలివస్తుంటారు.**పర్యాటక భవిష్యత్ దిశగా రామగిరి** :రూ.5 కోట్ల అభివృద్ధి పనులు, రోప్‌వే ప్రతిపాదన అమలైతే రామగిరి ఖిల్లా ఇకపై జిల్లాకే కాదు%ొా% తెలంగాణ రాష్ట్రానికే ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుందని అధికారులు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





# దుర్గం నగేష్ సామాజిక సేవ జర్నలిస్టులకు స్ఫూర్తి

## దుర్గం నగేష్ దంపతులకు ఆత్మీయ సన్మానం

### తెలంగాణ ఎస్సీ--ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్



**ఎన్టీపీసీ, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 21:** ఒక జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందిన డా. దుర్గం నగేష్ నేటి జర్నలిస్టులకు ఆదర్శమని తెలంగాణ ఎస్సీ%--%ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ అన్నారు. సామాజిక స్పృహ కలిగిన వారంతా ఆయన సేవలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్‌ను ఇటీవల డా. దుర్గం నగేష్ అందుకున్న నేపథ్యంలో, ఆదివారం ఎన్టీపీసీలోని ఆయన నివాసంలో తెలంగాణ ఎస్సీ%--%ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో డా. దుర్గం నగేష్, ఆయన సతీమణి దుర్గం ప్రమీలలకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బందెల రాజశేఖర్ మాట్లాడుతూ%"% డా. దుర్గం నగేష్ ఒక దినపత్రికలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేస్తూ ప్రజా సమస్యలపై వార్త కథనాలు రాసి పరిష్కారానికి కృషి చేశారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ, సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి రంగాల్లో పేదలకు సేవలందిస్తూ సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. డా. దుర్గం నగేష్ సతీమణి దుర్గం ప్రమీల ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ భర్తకు అండగా నిలిచి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఇటువంటి దంపతులను జర్నలిస్టులు స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బందెల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక్ దళ్ నాయకులు శివకుమార్, లవన్ కుమార్, వెంకట నరసయ్య, నిఖిల్ సాయి, హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

# మెరుగు సురేష్ కుమార్ మరణం తీరని లోటు

## కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జ్యోతి నగర్ చెందిన మెరుగు సురేష్ కుమార్ శనివారం ఆకస్మిక మృతి చెందిన సందర్భంగా ఆయన ఆత్మీయ మిత్రుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, సోదరుడు సంపత్ కుమార్, మిత్రబృందంతో కలిసి ఆదివారం కుటుంబ సభ్యుల్ని భార్య పిల్లల్ని, పరామర్శించి మనోధైర్యం నింపారు. భార్య సువర?, తల్లి నరసమ్మ, పిల్లలతో మాట్లాడుతూ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ సురేష్ కుమార్ ప్రజ్ఞ పాటవాలను, ఆయన పర్యావరణ, మిత్ర ఏకశిల హ్యాండ్ మేడ్ పేపర్స్ పరిశ్రమ ద్వారా అవార్డు పొంది ఉత్తమ అవార్డు, ఎంబీఏ గోల్డెమెడల్ లిస్ట్, ఉత్తమ హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి ఉత్తమ ప్లేయర్ అని గుర్తుచేసుకున్నారు. ఆయన మరణం పట్ల తీవ్రమైన దిగ్భ్రాంతిని విచారాన్ని వ్యక్తం చేస్తూ సురేష్ కుమార్ లన్ని లోటు తీర్చలేని పేర్కొన్నారు. కుమారులు శశాంక్, ఆశితోష్ ల ఉన్నత చదువుల కోసం, కుటుంబ అభ్యున్నతి కోసం తనవంతుగా బాల్య మిత్రునిగా తప్పనిసరిగా కృషి చేస్తానని మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మెరుగు సుభాష్ భూమయ్య డా. శిరీష ,డా. శ్రీధర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ కుటుంబ సభ్యులు మిత్రులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే.. పునర్జన్మ ఇచ్చేది డాక్టరే

## ఫార్మా కంపెనీలు, డయాగ్నస్టిక్ సెంటర్ల వలలో పడకండి-గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించేందుకు ముందుకు రండి

### పీజీ సీట్ల పెంపు, అందుబాటులో ఫీజులపై ప్రభుత్వాలు ఆలోచించాలి- కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు




**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి):** అమ్మ జన్మనిస్తే.. పునర్జన్మ ఇచ్చేది డాక్టర్లేనని, అందుకే డాక్టర్లను దైవంగా కొలుస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు. అంతటి పవిత్రమైన వృత్తిలో కొనసాగబోయే వైద్య విద్యార్థులంతా భవిష్యత్తులో ఫార్మా కంపెనీలు, డయాగ్నస్టిక్ సెంటర్ల వలలో పడి ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరారు. నిరంతరం వైద్య విజ్ఞానంలో మార్పులు వస్తూనే ఉంటాయని, ఈ విషయంలో ఎప్పటికప్పుడు అప్ డేట్ కాకపోతే శంకర్ దాదా ఎంబీబీఎస్ మాదిరిగా డాక్టర్లు మారితే 'డాక్టర్ మాత్ర రోగుల పాలిట వైకుంఠ యాత్ర' అవుతుందని అన్నారు. కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీ 24వ వార్షికోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగాబండి సంజయ్ మాట్లాడుతూ ప్రతిమ మెడికల్ కాలేజీతో సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. గర్భిణీ మహిళలకు "తల్లి బిడ్డ సంక్షేమ పథకం" కింద కేవలం 2 వేల రూపాయలు చెల్లిస్తే ప్రెగ్నెంట్ నుండి డెలవరీ వరకు పూర్తిస్థాయిలో సేవలందిస్తూ ప్రజల మన్ననలు చూరగొంటోందన్నారు. ఫార్మా కంపెనీలు, డయాగ్నస్టిక్ సెంటర్లు ఇచ్చే ఆఫర్లకు లోనై వారి వలలో పడితే ప్రజలకు అన్యాయం చేసినవారవుతారని పేర్కొన్నారు. కాబోయే డాక్టర్లంతా డాక్టర్ వృత్తిని వ్యాపారంగా కాకుండా మంచి ఆలోచనతో ప్రజలకు వైద్య సేవలందించి 'ఆరోగ్య భారత్'ను నిర్మాణానికి సహకరించాలన్నారు. డాక్టర్ వృత్తిలో నిబద్ధతతో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# ఓదెల ఎంపీడీవో గా అనిల్ రెడ్డి

**మంథని, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ఓదెల ఎంపీడీవో గా వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి బదిలీ అయ్యారు. గత 4 నెలల క్రితం మంథని మండల పంచాయతీ అధికారి గా బదిలీ అయి విధులు నిర్వర్తించి ఓదెల మండలానికి పూర్తి అదనపు బాధ్యతల మండల పరిషత్ అధికారిగా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణ కాలంలో సక్రమంగా విధులు నిర్వహించడం లో సహకరించిన ప్రతి ఒక్క అధికారికి, ఉద్యోగులకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు అనిల్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

# రాష్ట్రపతి 'ఎట్ హోమ్' కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతకాల విడిది సందర్భంగా సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన'ఎట్ హోమ్'రిసెప్షన్ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిచయ కార్యక్రమంలో రాష్ట్రపతి కి నమస్కారం చేసి పరిచయం చేసుకొని అనంతరం ముఖ్యమంత్రి, గవర్నర్, మంత్రులు, ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లతో కలిసి తేనీటి విందులో పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన సర్పంచ్, ఉప సర్పంచ్

**కథలాపూర్, డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):.** మండల పరిధిలోని దుంపేట సర్పంచ్ మల్యాల రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ యాటకర్ల నర్సయ్య ఆదివారం బీజేపీలో చేరారు. ఈ మేరకు బండి సంజయ్ నగరంలోని తన కార్యాలయంలో వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతన సర్పంచుల బండి సంజయ్ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్ రాజకీవానికి సర్పంచ్ తొలిమెట్టు అన్నారని, గ్రామాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలని స్థానిక సమస్యలపై దృష్టి సారించి పాలనపై పట్టు సాధించాలని చెప్పినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వర్రావు, నాయకులు గాంధారి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మల్లయ్య, లింగం, చెన్నవేని రాజేందర్, అజయ్, శ్రీకాంత్, చంద్రశేఖర్, సతీష్, నవీన్, వంశీ, రాజు, అవినాష్, రంజిత్ తదితరులు బీజేపీ యువ నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

## పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల సతీష్

**కొడిమ్యాల,డిసెంబర్ 21,(ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల సతీష్ తెలిపారు. కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని వాసవి హైస్కూల్లో ఆదివారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి మేధోశక్తిని పెంపొందించడానికి టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించి ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో దాదాపుగా 400మంది వివిధ పాఠశాలకు విద్యార్థులు పాల్గొన్నారని, ఈ పోటీలో విజేతకు రూ. 20వేలు, ఉత్తమ ప్రతిభ చూపిన 25మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు అందిస్తామని సతీష్ తెలిపారు.

